# నిబంధనలు పాటించకుండా ఆహార పదార్థాల తయారీ

**- అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్న కల్తీ ఆహార పదార్థాలు**

**- చిరుతిళ్ళపై రసాయనాల ప్రభావం**





**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 28 :**హైదరాబాద్‌లో పరిశుభ్రత, భద్రతా నిబంధనలను పాటించకుండా పనిచేస్తున్న ఆహార తయారీ యూనిట్లపై జరిపిన దాడికి సంబంధించిన నివేదిక అధికారులు తెలిపారు . ఈ దాడి లో ఆస్తులను స్వాధీనం చేసుకోవడం నిందితులను గుర్తించడం జరిగిందన్నారు .

అరుణ్ కుమార్ ఫుడ్స్ కంపెనీ, అంజనీ ఫుడ్స్, జైన్ ఫుడ్స్ కంపెనీలు ఈ కార్యకలాపంలో పాలుపంచుకున్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ నివేదికలో నిందితులుగా మున్నీర్ అరుణ్ కుమార్, వుండ్యాల మస్థాన్ రెడ్డి, విశాల్ జైన్‌లు ఉన్నారని తెలిపారు .స్వాధీనం చేసుకున్న ఆస్తి: స్వాధీనం చేసుకున్న వస్తువులలో వివిధ రకాల చిరుతిళ్లు (మిశ్రమాలు, చిప్స్, పప్పులు), సోడియం హైడ్రోసల్ఫైట్ వంటి రసాయనాలు, టాల్క్ పౌడర్, వాడిన వంట నూనె తదితర వస్తువులు స్వాధీనంచేసుకోవడం జరిగిందని తెలిపారు.బాబుల్ రెడ్డి నగర్‌లోని జైన ఆహారం పేరు. పైన పేర్కొన్న వ్యక్తులు ఎలాంటి నిబంధనలు పరిశుభ్రత పాటించకుండా, రసాయనాలను ఉపయోగించి వాటిని హైదరాబాద్‌లోని స్థానిక దుకాణాలకు వివిధ దుకాణాలకు విక్రయిస్తున్నారన్నారు.వివరాల్లోకి వెళితే అరుణ్ కుమార్ ఫుడ్స్ కంపెనీ

1) మున్నీర్ అరుణ్ కుమార్ మారప్ప, వయస్సు 34 సంవత్సరాలు, వ్యాపారం, కులం: రాజ మునూరుకాపు,
ప్లాట్ నెం 56, శ్రీరామ్ కాలనీ, జల్పల్లి, బాలాపూర్ మండలం అంజని ఫుడ్స్,2) వుండ్యాల మస్తాన్ రెడ్డి, తండ్రి పేరు స్వర్గీయ చంద్ర రెడ్డి, వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, కులం: రెడ్డి, నివాసం: ఇంటి నెం. 5-3-67/24/దీ, వెంకటేశ్వర కాలనీ, స్టేషన్ బుద్వేల్, కట్టేడన్, మైలార్‌దేవపల్లి
జైన్ ఫుడ్స్ కంపెనీ3) విశాల్ జైన్, తండ్రి పేరు వినోద్ జైన్, వయస్సు: 41 సం., వృత్తి: వ్యాపారం, జైన్ ఆహారం, నివాసం: ఇంటి నెం.10-3-3, ఫ్లాట్ నెం.1, నెహ్రూ నగర్, హైదరాబాద్‌స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి:
1) 99 కార్టన్ పెట్టెలు, (ఒక్కో పెట్టెలో 30 ప్యాకెట్లు 2)
25 కేజీల పల్లి బ్యాగ్, 3) 15 కేజీల టాక్ పౌడర్ 4) 15 కేజీల, 5) 2 చిక్కీ ప్యాకెట్లు (ఒక్కొక్కటి 2 కేజీలు)2) 1) మక్కాయ్ చుడ్వా-1 కేజీ (5 పాకెట్లు), 2) మక్కాయ్ చుడ్వా-1/2 కేజీలు (6 పాకెట్లు), 3) పాపిడి-1 కేజీలు (6 పాకెట్లు), 4) పాపిడి-1/2 కేజీలు (3 పాకెట్లు), 5) లాల్సేవ్-1 కేజీ (6 పాకెట్లు), 6) లాల్ రాఎజ (6) లాల్ రాఎజ 7 సాబుదానా-1/2 కేజీలు (6 పాకెట్లు), 8) ఘటియా-1/2 కేజీలు (10 పాకెట్లు), 9) పాపిడి-1/2 కేజీలు(25 పాకెట్లు), 10) అరటిపండు చిప్స్-1/2 కేజీలు (3పాకెట్లు), 11) నమక్ పోహా-1/2 కేజీలు(4 పాకెట్లు), 1 కేజీల ఆహారం (1/2) పాకెట్లు (1/2) పాకెట్లు మిశ్రమం-100 గ్రాములు (30 పాకెట్లు), 14) ఎవీ మిశ్రమం-500 గ్రాములు (20 పాకెట్లు), 16) రత్లామీ మిర్చి -1 కిలో (4 ప్యాకెట్లు), 17) వంట ఎసెన్స్-10 సీసాలు, 18) తీపి పేట-50 కిలోలు (3 సంచులు), 19) వాడిన వంట నూనె-3 టిన్లు, 20) సోడియం హైడ్రోసల్ఫైట్-250 గ్రాములు,3) 1) బటానా మిశ్రమం 20 ప్యాకెట్లు (ఒక్కో ప్యాకెట్ 900).స్వాధీనం చేసుకున్నారు.

# మార్చి 30న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**- సీఐటీయూ బీసీ డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు కాట్రావత్ కవిత**



**వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 28, మార్చి :**30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు , బీసీ డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు కాట్రవత్ కవిత తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ లేబర్ అడ్డా దగ్గర మార్చి 30న జరగబోయే చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం దగ్గరికి భవన నిర్మాణ కార్మికులందరూ తప్పనిసరి హాజరుకావాలని సీ ఎస్ సీహెల్త్ టెస్టుల పేరుతో కార్మికులను మోసం చేస్తున్నారన్నారని వారు చేసే టెస్టుల వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఉచిత టెస్టుల పేరుతో 349 కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రైవేటీకరణ చేయరాదని అన్నారు. సహజ మరణం, ప్రమాద మరణం బీమా ఈ రెండింటిని ఇప్పటికే ప్రైవేటు సంస్థకు అప్పజెప్పడం వల్ల కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు . కార్మికుల కోసం కొనసాగుతున్న మిగతా పథకాలను కూడా ప్రైవేటు శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. కార్మికుల డబ్బులను కొత్త పథకాల పేరుతో కార్మికులకు అందించాలని వారి పిల్లల చదువుల కోసం స్కాలర్షిప్లు ఇవ్వాలని, బిల్డింగ్ కార్మికునికి సొంత ఇంటి నిర్మాణం కోసం లోను మంజూరు చేయాలన్నారు.లేబర్ అడ్డాల దగ్గర మంచినీటి సౌకర్యం శ్రద్ధ నిర్మాణాలు చేపట్టాలని, 2009 ఇన్సూరెన్స్ కార్డుల రెన్యువల్ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డా అధ్యక్షులు అన్నపురం నర్సింగ్,. యాదయ్య చింటూ నాయక్ మొగిలి కృష్ణ అనిత శాంతమ్మ శ్రీనివాస్ వెంకటయ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం

**- వెట్టిచాకిరిచేయించుకుంటుందిబుద్దుల జంగయ్య విమర్శ**



**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 28:**మధ్యాహ్న భోజన కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుంది అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య విమర్శించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమావేశం ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు జిల్లెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి బుద్ధుల జంగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలకు 3000 వేతనమిస్తూ పనిచేయించుకుంటున్నారంటే వారితో వెట్టిచాకిరి చేయించుకోవడమే అవుతుందని ఆయన విమర్శించారు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిమిత్తం ఒక్కో విద్యార్థికి 6 రూపాయలు చొప్పున కేటాయించింది ప్రభుత్వం అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి9రూపాయలకేటాయిసింది 6 రూపాయలకు 9 రూపాయలకు ఏమి కొని తెచ్చి వండి పెట్టాలని ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి కొనలేని తినలేని స్థితిలో ప్రజానీకం కొట్టుమిట్టాడుతుంటే మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి పిల్లలకు పొట్ట మార్చకుండా అన్నం పెడుతున్నారని కనీసం నెలకు నెలకు బిల్లులో వచ్చే పరిస్థితి కూడా లేవని ఆయన తెలియజేశారు గురుకుల పాఠశాలలో ఇంటి గ్రేట్ స్కూల్స్ తెలంగాణ మాడల్ స్కూల్స్ అని పేర్లు పెట్టి ఏవేవో అభివృద్ధి చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఉన్నత పాఠశాలలపై దృష్టి పెట్టి కనీస వసతులు కల్పించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలన్నిటిని కూడా పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేశారు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్ని రకాల నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల దపదపాలుగా ఉద్యమించాల్సి ఉంటుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు ఈ సందర్భంగా నూతన కమిటీ వేయడం జరిగింది మండల అధ్యక్షులుగా ఎండి చోట మియా ఉపాధ్యక్షులుగా రాధా లక్ష్మి ప్రధాన కార్యదర్శిగా శేఖర్ గౌడ్ సహాయ కార్యదర్శిగా మహేశ్వరి రవి కోశాధికారిగా శివంఈశ్వరి కమిటీ సభ్యులుగా మరో 10 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఆయన తెలియజేశారు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సోమవారం రోజు మండల అధికారులకు విన్నతి పత్రం ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండల పరిధిలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులందరికీ కూడా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లెల్ల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు ఎండి షబ్బీర్ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన

**- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**





**వార్త ప్రతిక :-చిన్నగూడూరు :**మహబూబాబాద్ జిల్లా మార్చి శనివారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, చిన్న గూడూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీబించారు. మార్చి" తేదీ నుండి జిల్లాలోని (43) పరీక్షా కేంద్రాల ద్వారా (ఒ137) మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ సూచనల ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ (3) సిట్టింగ్ స్క్వాడ్స్ ప్రతీ కేంద్రానికి ఒక్కటి. సుమారు (375) పరీక్షల నిర్వహణ సిబ్బంది. (45) వైద్య బృందాల సిబ్బంది, అదనపు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, నిత్య పర్యవేక్షణలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు కొనసాగడం.జరుగుతుందన్నారు. చీఫ్ సూపర్టెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాల ఓపెనింగ్, క్లోజింగ్ ప్రక్రియ, విద్యాశాఖ ప్రధాన కార్యాలయం నుండి వైర్లెస్ సెట్ ద్వారా పర్యవేక్షణ సూచనలు జారీ చేస్తున్నారని. ఈరోజు డీఈవో వి. రాజేశ్వర్, డోర్నకల్, కురవి (1) ఏజిసి మందుల శ్రీరాములు మహబూబాబాద్, గార్ల, బయ్యారం, కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ (28) కేంద్రాలలో జరుగుతున్న పరీక్షల సరళని తనిఖీ చేశారనీ, ఈ రోజు (విమిన్) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై శాతం నమోదు అయ్యిందని తెలిపారు, ఏప్రిల్ వరకు జరిగే పరీక్షల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సమగ్రమై ఉందని తెలిపారు, అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశిలించి రికార్డులను హాజరు వివరాలను స్టాడును తనిఖీ చేశారు, పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని సూచించారు. అంగవ్వాడి కేంద్రం సరిధిలో ఉన్న శ్యామ్, మ్యామ్, పిల్లలను గమనిస్తూ ఉండాలని, బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపిల్లలకు, బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండాలన్నారు.అన్ని విద్యాసంస్థలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు


# టాలెంట్ టెస్ట్‌లో టాపర్‌గా నిలిచిన విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి




**చౌటుప్పల్, మార్చి 28,(వార్త పత్రిక) :**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో బొమ్మిరెడ్డి హర్షిత రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచింది.2022-23 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్‌కు నిర్వహించిన ఈ పరీక్షను రిలయన్స్ సంస్థ, ఎఫ్ ఎఫ్ ఈ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హర్షిత రెడ్డి కి రిలయన్స్ సంస్థ నుంచి రూ.2,00,000, ఎఫ్ ఎఫ్ ఈ సంస్థ నుంచి రూ.2,00,000 మొత్తంగా రూ.4, 00,000 ప్రోత్సాహక నగదు బహుమతిగా అందజేశారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించిన రిలయన్స్, ఎఫ్ ఎఫ్ ఈ సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి మరింత సహాయం అందించాలని కోరారు

# గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డీ డి

**- ఐటిడిఏ డి డీ విద్య శాఖ దబ్బగట్ల జనార్ధన్**





**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**తాడ్వాయి మండలంలోని ఊరట్టం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించడం జరిగింది ముందుగా పాఠశాల పరిశుభ్రత మరియు పరిసరాల నిర్వహణపై ప్రత్యేకంగా సమీక్షించడం జరిగింది అనంతరం పదోవ తరగతి విద్యార్థులను కలసి పరీక్షలు బాగా రాయాలి మంచి మార్కులతో గిరిజన సంక్షేమ శాఖకు మీ పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావలి అన్నారు 3వ, తరగతినుండి 9వ, తరగతి విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్, లెక్కల, సైన్స్ సబ్జెక్టులపై కనీస సామర్థ్యాలు పెంచుకోవాలి అన్నారు లెర్నింగ్ ఔట్కమ్స్‌పై పాఠశాల సబ్జెక్టు వారికీ ఉపాధ్యాయులు సమీక్ష చేయాలి అని సూచించారు, సంక్షేమ గృహం లో విద్యార్థులకు చక్కటి రుచికరమైన భోజనం అందించాలని అని సూచించారు పాఠశాల రికార్డ్స్ అన్ని తనిఖీ చేసినారు పాఠశాలకు అభివృద్ధి మరియు నిర్వహణపై ప్రధాన ఉపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ ని ప్రశంసించారు గిరిజన సంక్షేమ పాఠశాలలను సమష్టిగా అభివృద్ధి చేసుకుందాం అన్నారు ఆశ్రమ పాఠశాలలోని చదువుతున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల తొలగింపు:మద్రాస్ తండా సర్పంచ్ మలోత్ గంగాలి చొరవ



**వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 28 :**మద్రాస్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొండంగుల బోడు మరియు మద్రాస్ తండా గ్రామాల్లో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను,లైన్లను తొలగించి ప్రధాన రహదారి పక్కకు మార్పించినట్లు సర్పంచ్ మలోత్ గంగాలి తెలిపారు.గత కొంతకాలంగా ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యే వారు. వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని,అలాగే ఇళ్లపై అదనపు నిర్మాణాలు చేపట్టడానికి వీలు పడటం లేదని పలువురు గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్,విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నిధులను సమకూర్చి,ఇళ్లపై ఉన్న స్తంభాలను తొలగింపజేశారు.కొత్తగా మెయిన్ రోడ్డు వెంబడి విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మలోత్ గంగాలి మాట్లాడుతూ.."ప్రజల భద్రతే మాకు ముఖ్యం ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న కరెంటు లైన్ల వల్ల ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయం ఉండేది.ఇప్పుడు ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం.గ్రామ అభివృద్ధికి,ప్రజల సౌకర్యార్థం మరిన్ని పనులు చేపడతాం"
అని పేర్కొన్నారు.తమ సమస్యను తీర్చి నం దుకు కొండంగుల బోడు మరియు మద్రాస్ తండా గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 200 మందికి చెక్కులు సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి



**వార్త ప్రతిక:- మరిపెడ :**సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. శనివారం మరిపెడ మండలం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. రాంచందర్ నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మండలంలోని సుమారు 200 మందికి చెక్కులు మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీకి అతీతంగా ప్రతి పేదవాడికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్ ,మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ , వారితో పాటు కాంగ్రెస్ యువజన నాయకులు బుర్ర నవీన్, బానోతు మహేష్ నాయక్, సీనియర్ నాయకులు వెంకన్న, వంశి, దశ్రు, బానోతు రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

